## పేషంట్ చెప్పేకథలు

వేపపువ్వు. మామిడికాయలు. మల్లె మొగ్గలు. పరిమళాలు, సుందర స్వప్నాలు. సిగ్గుదొంతరలు.... ఆకాశం జాలితలచి జారవిడిచిన వెన్నెల తునక రూపం దిద్దుకుని తనముందుకు నడిచివచ్చినట్లనిపించింది శృతికి హసంతిని చూడగానే. హసంతి చేతిలో హార్లిక్స్ సీసానిండా ఉగాది పచ్చడి.



# జ్వాల

డాక్టర్ ఆలూరి విజయలక్ష్మి

"ఆంటీ! అమ్మ యిచ్చిరమ్మంది."

"నాక్కావలసింది ఉగాది పచ్చడి కాదు" అర్థవంతంగా చూసింది శృతి.

"మరేమిటి ఆంటీ?" అమాయకంగా అడిగింది హసంతి.

"నీ పెళ్ళి భోజనం" హసంతి చెక్కిళ్ళు ఎర్రబడ్డాయి. కళ్ళు వాలిపోయాయి.

"అప్పుడే ఎక్కడాంటీ? మా బావ ఐ.ఏ.ఎస్. పరీక్షవాలి. తను తప్పకుండా సెలక్ట్ అవుతాడనుకోండి. కాని.... తరువాత అదేదో ట్రైనింగ్ వుందటకదా. అది కూడా అయిపోవాలి" హసంతి పెదవుల మీద చిరుహాసాలు. కనుపాపల్లో కలల దీపాలు.

"అప్పటిదాకా పెళ్ళి వద్దంటున్నాడు మా బావ" హసంతి కంఠంలో నిరాశ. నుదుటి ముడతల్లో తీరని వ్యధ.

"ప్చ! ఐతే యిప్పుడప్పుడే నీ పెళ్ళి భోజనం తినే అదృష్టం నాకు లేదన్న మాట!" తమాషాగా నిట్టూర్చింది శృతి.

"భోజనందేముంది ఆంటీ!...."

"అలా అనకు మరి. పెళ్ళిభోజనం. అదీ కలెక్టరుగారి పెళ్ళి భోజనమంటే.... ఆ గ్రేస్. ఆ హోదా. ఆ గొప్పపేరు" గర్వంతో మెరుస్తున్నాయి హసంతి కళ్ళు.

"మా బావ చాలా మంచాడు ఆంటీ! ఆ టెక్కులు. నిక్కులు అంటే చిరాకు. మనుషులంటే ప్రాణమిస్తాడు. ఈసారొచ్చినప్పుడు బావని మీకు పరిచయం చేస్తాను. మీరే చూస్తారు తనెలాంటివాడో!" ఆనందంగా బావ గుణాల్ని వర్ణించసాగింది హసంతి. బావంటే ఆ అమ్మాయికున్న అనురాగాన్నీ, అవధుల్ని మించిన ఆరాధననూ ముచ్చటగా గమనిస్తూంది శ్రుతి.

హసంతి ఆనందాన్ని హరించివేసే, ఆమె కలల్ని, కోరికల్ని చెల్లాచెదురుచేసే సంఘటన జరిగింది కొన్ని మాసాల తరువాత. ఆమె బావ తనతోటి ఐ. ఏ. ఎస్. ఆఫీసరొకామెను పెళ్ళాడాడు. మౌనంగా, పెదవి విప్పకుండా, రెప్ప వాల్చకుండా, నిశ్చలంగా శూన్యంలోకి చూస్తూ కూర్చున్న హసంతి రూపం విభ్రాంతిని కలిగిస్తూంది. రాత్రింబవళ్ళు నిద్రపోకుండా, చలనంలేకుండా కూర్చుంటున్న హసంతినిచూస్తే గుండె చెరువవుతూందామెతల్లిదండ్రులకు. ఆమెలోకదలికనెలా తీసుకురావాలో, మామూలు లోకంలోకెలా తేవాలో పాలుపోక శృతి సలహా అడిగారు.

మందులిచ్చి. బుజ్జగించి. నచ్చచెప్పి. ప్రతి ఆదివారం బలవంతాన ఎటో కటు తీసుకువెళ్ళి హసంతి మనసు మళ్ళించి మనుషుల్లోపడేలా చేసింది శృతి.

"థాంక్ యూ డాక్టర్! మీరు మా అమ్మాయికి చేసిన మహోపకారాన్నీ జన్మలో మరిచిపోలేం." కృతజ్ఞతతో ఒణికింది హసంతి తండ్రి స్వరం.

"నాదేముందండీ. టైమ్ — టైమ్‌కి ఎంతటి లోతైన గాయాల్నీ మాన్పడానికి శక్తి వుంటుంది."

హసంతి హసిస్తూంది. నలుగురితో మాట్లాడుతూంది. అందుకెంతో పొంగిపోయిన ఆమె తల్లిదండ్రులు హసంతి అంటే మక్కువ చూపుతున్న శ్రీనివాస్‌కిచ్చి వైభవంగా ఆమె వివాహం జరిపించారు.

"ఏమ్మా? ఏమయింది? ఎందుకలా వున్నావు?" రెండు మాసాల తరువాత విపరీతమైన మనఃక్లేశంతో తన దగ్గరికొచ్చిన హసంతిని అడిగింది శ్రుతి.

"ఆంటీ! రోజు రోజుకీ నాకు నేను అర్థంకాకుండా పోతున్నాను. కొన్నేళ్లుగా నేను పెంచుకున్న కోరికల్ని. కలల్ని ఒక్కసారిగా మరిచిపోలేకపోతున్నాను. బావ ప్రాణంలో ప్రాణంలా బ్రతకాలని బావ ప్రేమలో స్వర్గాన్ని చూడాలని. బావ భార్యగా అతని జీవితాన్ని. హోదాని, కీర్తిని పంచుకోవాలని. ఎన్ని అందమైన ఊహలు!! ఎన్నెన్ని బంగారు స్వప్నాలు!! అన్నిటినీ ఒక్కక్షణంలో కూలదోసి వెళ్ళిపోయాడు బావ. బ్రతుకులో అన్నీ మనం కోరుకున్నట్లే జరగవు.... ఎన్నో ఎదురు దెబ్బలు తగుల్తుంటాయి. దెబ్బలు మాన్పుకుని నిలబడాలి. రెట్టింపు వేగంతో నడవాలని నాకు తెలుసు. కాని.... అలా తెలవడానికీ, ఆచరణలో పెట్టడానికీ ఎంత భేదముందో అనుభవమవుతూంది. ఆంటీ! శ్రీనివాస్‌ని హృదయపూర్వకంగా ప్రేమిస్తూ జరిగిపోయిన వాటిని మరిచిపోవాలని నా ప్రయత్నం" గద్గద కంఠంతో నెమ్మదిగా చెప్పుకుపోతూంది హసంతి.

"ఆంటీ! నా ప్రయత్నంలో నేనెంత ఘోరంగా ఓడిపోతున్నానో తెలుసా! శ్రీనివాస్ నా దగ్గరకు వస్తే చాలు. బావ నా కళ్ళముందు నిలుస్తాడు. శ్రీనివాస్ నన్ను ముట్టుకుంటే చాలు. నా కెంతో ప్రియమైన బావస్పర్శ గుర్తుకొచ్చి శ్రీనివాస్‌నుంచి దూరంగా జరిగేదాకా నాకు కంపరంగా వుంటోంది. ఒకవైపు అతనికి దగ్గర కాలేని అశక్తత, మరోవైపు అతనికి మానసికంగానూ, శారీరకంగానూ ఏ

అందమైన అనుభూతిని యివ్వలేక పోతున్నానన్న బాధ, నా మానసిక దౌర్బల్యాలతో, నిగ్రహించుకోలేని సెంటిమెంట్స్‌తో అతన్ని బాధించడం అమానుషం అన్న స్పృహ.... చిత్రహింస ననుభవిస్తున్నాను ఆంటీ!....ఆంటీ! నాకేమైనా మందివ్వండి. గతాన్ని పూర్తిగా మరిపించగల మందు. పూర్వపు జ్ఞాపకాల్ని. అనుభవాల్నీ నా హృదయంలో నుంచి తుడిచేయగల మందిచ్చి పుణ్యం కట్టుకోండి ఆంటీ!........ఆంటీ. నాకు బ్రతకాలనుంది. సుఖంగా బ్రతకాలనుంది. బ్రతుకును సంపూర్తిగా అనుభవించాలనుంది." ఉద్వేగ భరితమైన స్వరంతో చెప్తూంది హసంతి.




హై పవర్ సర్ఫ్
అమిత తెల్లగా ఉతుకుతుంది...
అమిత తెల్లగా, కనువిందుగా.

మీ బాబు బట్టలు మురికి చేసుకోవడంలో ఘటికుడా? ఆ మురికి వదలగొట్టడానికి మీకూ ఘనమైనదే కావాలి మరి. అదే హై పవర్ సర్ఫ్.

హై పవర్ సర్ఫ్‌లో ఉంది అతి శక్తివంతమైన ఫార్ములా. దానిలోని హెచ్చు ఉతికే శక్తి మురికినీ, జిడ్డు మరకల్నీ మటుమాయం చేస్తుంది. బాగా మాసిపోయిన దుస్తుల్ని కూడా తెల్లగా మిలమిల మెరిసేలా చేస్తుంది సర్ఫ్. సర్ఫ్ రంగు బట్టలకు కూడా మంచిది. వాటిని పరిశుభ్రంగా, కాంతివంతంగా ఉంచుతుంది. ఇంటిల్లిపాది బట్టలకూ ఉతుకులో అదనపు తెల్లదనం, కాంతి ఇస్తుంది హై పవర్ సర్ఫ్. ఎక్కువ మంది తల్లులు మరే ఇతర వాషింగ్ పౌడర్‌కు బదులు సర్ఫ్‌నే వాడటంలో మరి ఆశ్చర్యం ఏముంది గనక?




ఎక్కువ మంది తల్లులు మరే ఇతర వాషింగ్ పౌడర్‌కు బదులు సర్ఫ్‌నే వాడతారు.

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్-SU. 225 203 TL